బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

అవగాహన కల్పిస్తున్న డీసీపీయూ కౌన్సిలర్ పద్మ

ఎదులాపురం, మార్చి 19: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీసీపీయూ కౌన్సిలర్ పద్మ అన్నారు. బుధవారం అదిలాబాద్‌లోని న్యూ హౌసింగ్ బోర్డులో గల తెలంగాణ బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో షుర్ ఎన్జీవో ఆధ్వర్యంలో షుర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, ఫీల్డ్ సూపర్‌వైజర్ కిరణ్‌తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీయూ కౌన్సిలర్ పద్మ హాజరై మాట్లాడారు డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అనేది బాలల వ్యవస్థ కోసం పని చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులతో బాల్యవివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ మౌనిక, ఉపాధ్యాయులు స్వప్న, సునీత, ప్రణీత సరిత పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ పంటలతో అధిక లాభాలు

జైనథ్, మార్చి 19 : ఆయిల్ పామ్ పంటలతో అధిక లాభాలు వస్తాయని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సుధాకర్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని ఆడ గ్రామంలోని ముస్కుస్వామి ఆయిల్ పామ్ పంట క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలో తెల్ల దోమ (సర్పిలాకార రుగోస్) వల్ల కలిగే నష్టాలు, నియంత్రణ చర్యల గురించి వివరించారు. ఆడ గ్రామంలోని ఒన్న గంబీర్ సేంద్రియ వర్మీకంపోస్ట్ యూనిట్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారి అలేఖ్య, ప్రీయానిక్ కంపెనీ ఏరియా మేనేజర్ శ్రీకాంత్, గణేశ్, పోచ్చన్న, రైతులు గంభీర్, వెంకటి, శ్రీనివాస్, సంతోష్, గంగన్న పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడి

కడెం, మార్చి 19: కడెం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ సమీపంలో గుడుంబా స్థావరాలపై అబ్కారీ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన 5 డ్రమ్ముల బెల్లం పానకాన్ని పట్టుకొని ధ్వంసం చేశారు. అనంతరం 20 కిలోల పటిక, 120 కిలోల నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అబ్కారీ శాఖ ఎస్ఐ అభిషేకర్ తెలిపారు. ఈ తయారీకి పాల్పడిన నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఇచ్చోడ, మార్చి 19 : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇచ్చోడ ఎస్ఐ తిరుపతి అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, సిరికొండ మండలాల్లోని ఆటో అడ్డావద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాల పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. సైబర్ నేరల గురించి వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వైద్య సేవలు అందించాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా
- అన్ని శాఖల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో సమావేశం

ఎదులాపురం, మార్చి 19 : రిమ్స్‌కు వచ్చే పేదలను దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలు అందించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రిమ్స్ వైద్య కళాశాలలో బుధవారం డైరెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిమ్స్‌కు వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది ముందుండాలని అన్నారు. ముఖ్యంగా గైనకాలజీ డిపార్ట్‌మెంట్‌లో అన్ని రకాల ప్రసవాలు చేయాలని రెఫరల్ లేకుండా చూడాలని తెలిపారు. అన్ని రకాల వైద్య పరీక్షలకు సంబంధించి ప్రొఫెసర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నర్సింగ్ కళాశాలలో ఎన్ని పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఏ ఏ పోస్టు ఖాళీ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ సమాధానం ఇస్తూ ఇటీవల ఈ ఏడాది ఎంఎస్సీ నర్సింగ్ కోసం దరఖాస్తు చేశామని తెలిపారు. 8 మంది స్టాఫ్ నర్సులను టీచింగ్ ఫ్యాకల్టీ కోసం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆర్ ఎంవోలు ఎంతమంది ఉన్నారు ఏమి పని చేస్తున్నారు. విధులు బాధ్యతలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య శ్రీని ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల పెంచిందని ఆరోగ్య శ్రీలో పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం అన్ని శాఖల ప్రొఫెసర్లను వారి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రాథోడ్ నరేందర్, దవాఖాన సూపరింటెండెంట్లు డాక్టర్ అశోక్, డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎదులాపురం: మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

గవర్నర్ దత్తత తీసుకున్న బుర్కి గ్రామం సందర్శన

ఎదులాపురం, మార్చి 19 : గవర్నర్ దత్తత తీసుకున్న బుర్కి గ్రామాన్ని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులతో కలిసి బుధవారం సందర్శించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు కార్యక్రమంలో గ్రామస్తులకు దుప్పట్లు, విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. ముందుగా రూరల్ బుర్కి గ్రామానికి అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన వాహనంలో చేరుకున్నారు. అనంతరం గ్రామస్తులు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల తీరును కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో అన్ని మౌలిక వసతులు, అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ భవనం, కమ్యూనిటీ హాల్ నూతనంగా నిర్మించామన్నారు. అంకోలి నుంచి బుర్కి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, ముందుగా రెవెన్యుకు సంబంధించి 1.6 కిలో మీటర్లు బీటీ రోడ్డు నిర్మాణం, తదుపరి అటవీ శాఖ అనుమతులతో మిగతా రోడ్డు నిర్మాణం చేపడుతామని తెలిపారు. ఈ పనులు మార్చి చివరిలోగా పూర్తి చేయాలని ట్రైబల్ వెల్ఫేర్ ఈఈని ఆదేశించారు. ఓపెన్ వెల్‌కు రిటర్నింగ్ వాల్ ఏప్రిల్ 7వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే సోలార్ ద్వారా నీటి సదుపాయం కల్పించడానికి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు రెడ్ సీ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. ఐటీడీఏ ద్వారా 20 మందికి డీజిల్ ఇంజన్, స్పింకర్లు, ట్రాక్టర్, క్రషర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా తెలిపారు. అంగన్‌వాడీ ద్వారా పోషకాహారం అందించడం జరుగుతున్నదని, అంగవాడీ టీచర్, సీఆర్టీ తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు శాతాన్ని, పౌష్టికాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వారి వెంట గ్రామ పెద్ద సోనేరావ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ, డీడబ్ల్యూవో మిల్కా, ఆర్‌అండ్‌బీ, మిషన్ భగీరథ, ఫారెస్ట్, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ శాఖ ఏవో, డీసీపీవో రాజేంద్రప్రసాద్,ఎంపీడీవో, ఎంపీవో ఉన్నారు.

కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బేల, మార్చి 19 : ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తమపై చర్యలు తీసుకుంటున్న పోలీసులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బేల పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పని చేయాల్సింది పోయి ప్రతిపక్షంలాగా రోడ్డుపైకి వచ్చి నిరసనలు, దిష్టిబొమ్మ దహనాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తాము ప్రజల కోసం నిరసనలు, ధర్నాలు చేస్తే అరెస్టులు చేస్తూ కేసులు పెడుతున్నారన్నారు. దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని లేనిచో కోర్టుకు వెళ్తామని అన్నారు. ఇక్కడ నాయకులు మధుకర్, సతీశ్ పవార్, దేవన్న, విఠల్ ఉన్నారు.

బేల ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించాలి

బేలలోని పీహెచ్‌సీని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బేల, మార్చి 19: పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో మాజీమంత్రి జోగు రామన్న చొరవతో కేసీఆర్ ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లా బేలలో రూ.కోటి 53 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని త్వరలో ప్రారంభించాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం నూతనంగా నిర్మించిన పీహెచ్‌సీని సందర్శించారు. అనంతరం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పేదలకు మంచి చేయాలని ఉద్దేశంతో అనేక సంక్షేమ ఫలాలు అందించారని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను విస్మరిస్తుందన్నారు. కోట్లు వెచ్చించి పేదల సౌకర్యార్థం దవాఖాన నిర్మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన్నప్పటికీ ప్రారంభించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని దవాఖాన ప్రారంభించి పేదలకు వైద్యం అందేలా చూడాలని పేర్కొన్నారు. లేని పక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవన్న ఒల్లాప్పల్, మస్కే తేజ్‌రావ్, మధుకర్ జక్కుల్వర్, యువ నాయకులు సతీశ్ పవార్, మంగేశ్ ఠాక్రే, సునీల్, విపిన్‌ఖోడే, విశాల్, ఆకాశ్ గుండావర్, నానాజీ చార్డే, విఠల్ వరడే, అర్వింద్ వాన్కడే పాల్గొన్నారు.

నిధులను సమర్థవంతంగా వినియోగించాలి

మాట్లాడుతున్న నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, మార్చి 19 : పట్టణాల అభివృద్ధికి కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం నిర్మల్ కలెక్టరేట్‌లో ఆమె మాట్లాడుతూ మున్సిపాల్టీలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులను పారదర్శకంగా వినియోగించాలని సూచించారు. మున్సిపాల్టీల వారిగా కేటాయించిన నిధులు, చేపట్టిన పనుల ఖర్చు, అందుబాటులో ఉన్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత వానకాలం వరదల వల్ల నష్టపోయిన మౌలిక సదుపాయాలకు మరమ్మతుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్‌అహ్మద్, కమిషనర్లు పాల్గొన్నారు.

చలి వేంద్రాలు ఏర్పాటు చేయండి

నిర్మల్ అర్బన్, మార్చి 19 : నిర్మల్ జిల్లాలో పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రధాన కూడళ్లలో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ప్రారంభించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషర్ జగదీశ్వర్, తహసీల్దార్ రాజు, మున్సిపల్ డీఈ హరిభువన్ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు విధులు నిర్వహించాలి

163 బీఎన్ఎస్ఎస్ అమలు

ఇంద్రవెల్లి/ఉట్నూర్, మార్చి 19: శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రధాన లక్ష్యంగా విధులు నిర్వహించాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి, ఉట్నూర్ పోలీస్ స్టేషన్లను ఎస్పీ తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని ఫిర్యాదుల స్వీకరణ విభాగంతో పాటు పలు రకాల రికార్డులు, కేసుల నమోదు వివరాలు, పరిశుభ్రతను పరిశీలించారు. పోలీస్ అధికారులతో పాటు పోలీసులకు పలు సుచనలు చేశారు. అనంతరం కేస్లాపూర్ నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నాగోబాను దర్శించుకున్నారు. ఆయన వెంట ఉట్నూర్ ఏఎస్పీ కాజల్‌సింగ్, సీఐ మొగిలి, ఎస్ఐ లు సునీల్, మనోహర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఎదులాపురం, మార్చి 19: ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న 10106 మంది విద్యార్థుల కోసం 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు గుంపులుగా ఉండరాదని సూచించారు. పట్టణంలో విద్యార్థులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ సిబ్బంది ద్వారా బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలు

ప్రణాళికంగా చదివితే పోటీ పరీక్షల్లో విజయం

నిర్మల్ అర్బన్, మార్చి 19 : విద్యార్థులు డిగ్రీ ప్రథమ సంవత్సరం నుంచే పోటీ పరీక్షలకు ప్రణాళికంగా సన్నద్ధమైతే ఏ పరీక్షల్లో నైనా విజయం సాధ్యమని నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. బుధవారం నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సివిల్స్, గ్రూప్స్ పరీక్షల్లో ఎలా రాణించాలో వివరించేందుకు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

సమస్యను తెలుసుకుంటున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్

నార్నూర్, మార్చి 19 : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆర్‌డబ్ల్యూఎస్, మండల ప్రజా పరిషత్ అధికారులు ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని సుంగపూర్ గ్రామ పంచాయతీని బుధవారం సందర్శించారు. 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన తాగునీటి కోసం ఆదివాసీల ఆగమాగం అనే కథనానికి అధికారులు స్పందించారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు వారానికి ఒకటి, రెండు సార్లు వస్తుందని, ఆ నీటిని మేము తాగామని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి శాశ్వతంగా పరిష్కరించేలా చూడాలని అధికారులతో గిరిజనులు మొరపెట్టుకున్నారు. ఇట్టి విషయాన్ని ఫోన్ ద్వారా ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చంద్రమోహన్‌తో మాట్లాడగా రూ.30లక్షలతో ప్రతిపాదనలు పంపించామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఫోన్‌లో తెలిపారు. ఇక్కడ ఎంపీవో సాయిప్రసాద్, ఏఈ ప్రీతమ్, కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు ఉన్నారు.

భర్త చేతిలో భార్య హత్య

ఖానాపూర్ రూరల్, మార్చి 19: ఖానాపూర్ మండలంలోని రాజురాబావపూర్ తండాలో భర్త తన భార్యను కొట్టి హత్య చేసినట్లు సీఐ అజయ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. గొసంపల్లె గ్రామానికి చెందిన ధరావత్ గంగాధర్ తమ చెల్లెలను 11 సంవత్సరాల క్రితం రాజురాబావపూర్ తండాకు చెందిన లావుడ్య అర్జున్‌కు ఇచ్చి వివాహం చేశారు. అప్పుడప్పుడు వీరి ఇద్దరి మధ్య తరుచుగా గొడువలు జరిగేవి. మంగళవారం రాత్రి ఇద్దరి మధ్య గొడువ జరగడంతో లావుడ్య అర్జున్ తన భార్య సరోజను కొట్టి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో పక్కన ఉన్న బంధువుల చూసి చనిపోయిందని గ్రహించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని ఎఎస్పీ రాజేశ్ మిన్నా సందర్శించారు. సోదరుడు గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

నిర్మల్ అర్బన్, మార్చి 19 : నిర్మల్ జిల్లాలో ఈ నెల 21వ తేదీ నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్‌ను అమలు పరుస్తూ పటిష్ట బందోబస్తును నిర్వహించనున్నట్లు ఎస్పీ జానకీషర్మిల తెలిపారు. పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న 9129 మంది విద్యార్థుల కోసం 47 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు డీజేలతో ఊరేగింపులు ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

మెరిట్ లిస్టు

జాబితా విడుదల

నిర్మల్ చైన్‌గేట్, మార్చి19 : రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం(ఆర్బీఎస్కే) లో కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తున్న అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల చేసినట్లు జిల్లా వైద్యాధికారి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్బీఎస్కే లో వైద్యాధికారి ఆయుష్ (పురుష, స్త్రీ) ఫార్మాసిస్టు, జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమంలో భాగంగా ఎంపీహెచ్ఏ(ఆడ), రిఫ్రిజిరేటర్ మెకానిక్, డీఈవోకం, అకౌంటెంట్ ఉద్యోగాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్, సెలక్షన్ జాబితా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. జాబితాను వెబ్‌సైట్ www.nirmal.telangana.gov.in పోర్టల్ నందు, జిల్లా వైద్యాధికారి కార్యాలయం నోటీస్ బోర్డులో పొందుపరిచినట్లు తెలిపారు.

జిల్లా పారాలీగల్ వాలంటీర్ల సేవలు ఉన్నతం

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 19 : జిల్లా పారా లీగల్ వాలంటీర్లు చేస్తున్నటు వంటి సామాజిక సేవలు చాలా ఉన్నతమైనవని సెషన్ జడ్జి, జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ సెక్రటరీ రాధిక అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో పారా లీగల్ వాలంటీర్లు, పెన్షనర్లతో వినియోగదారుల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్‌కుమార్, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవీదాస్, అఖిల భారత రాష్ట్ర పెన్షన్ల సమైక్య జాతీయ కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

'గ్రూప్-1ను పున: మూల్యాంకనం చేయాలి'

ఉట్నూర్, మార్చి 19 : ఇటీవల జరిగిన గ్రూప్-1 పరీక్షలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగ్‌దేవ్ పటేల్, టీఎస్ఎస్‌వో జిల్లా అధ్యక్షుడు జాడి వెంకటేశ్ మండిపడ్డారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని కుమ్రం భీం ప్రాంగణంలో భీం విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు జరిగాయని, పేపరును పున: మూల్యాంకనం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజు, కనక తుకారాం, కుమ్రం జంగు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు

నిర్మల్ అర్బన్,మార్చి 19 : ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం ముగిశాయి. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 23 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు డీఐఈవో జాదవ్ పరశురాం తెలిపారు. బుధవారం నిర్వహించిన చివరి పరీక్షకు 6416 మంది విద్యార్థులకు 6049 మంది పరీక్షకు హాజరుకాగా 367 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

తృటిలో తప్పిన రోడ్డు ప్రమాదం

గుడిహత్నూర్, మార్చి 19 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్‌లో బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇచ్చోడ వైపు నుంచి ఆదిలాబాద్‌కు వెళ్తున్న రెండు లారీలు సైడ్ తీసుకునే క్రమంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న మరో కంటైనర్ లారీని వెనుక నుంచి ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో లారీ క్లీనర్ క్యాబిన్‌లో చిక్కుకోగా స్థానికులు బయటకు తీశారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తరచుగా లారీలు జాతీయ రహదారిపై నిలిపివేయడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

బోథ్, మార్చి 19: యువకులు క్రీడల్లో రాణించాలని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా సొనాల మండలంలోని పార్డి (బీ) గ్రామంలో తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో యువకులకు టీ షర్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఇర్ల అభిలాష్, మాజీ సర్పంచ్ మారుతి, మాజీ ఎంపీటీసీ రోహిదాస్, నాయకులు భీంరావ్ పాటిల్, మునేశ్వర్ సోమన్న, చిలుకూరి నరేందర్, చిన్నయ్య, మహేశ్, పార్డి(బీ) సార్‌మేడి లక్ష్మణ్, బండు, సుంగన్న, భీంరాజ్, నగేశ్, సురేశ్, శంకర్, సుదర్శన్, వెంకటేశ్, రాము, హేమన్ రావ్, సీతారాం పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుడి అరెస్టు

బేల, మార్చి 19 : బేల మార్కెట్ యార్డు వద్ద మహారాష్ట్రలో మట్కా నిర్వహించడానికి వెళ్తున్న మట్కా నిర్వాహకుడు టేకం దత్రును ఎస్ఐ దివ్యభారతి, సిబ్బంది పట్టుకున్నారు. మహారాష్ట్రలోని కోర్పణ కేంద్రంగా బాలుతో టేకం దత్రు మట్కా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టేకం దత్రు వద్ద నుంచి మట్కా చీటీలను, రూ.7500 నగదును సీజ్ చేసి అతనిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆరోగ్య కేంద్రాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల ధ్రువీకరణ పత్రాలు

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 19: నిర్మల్ జిల్లాలో నాలుగు ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్లు లభించినట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లాలోని సారంగాపూర్ మండలం చించోలి(బీ), లక్ష్మణచాంద మండలం మల్లాపూర్, ముథోల్ మండలం తరోడ, బాసర మండలం కౌత ఆరోగ్య కేంద్రాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్లు లభించినట్లు తెలిపారు. జాతీయ స్థాయి బృందం అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి పలు నాణ్యత ప్రమాణాలను బేరీజు వేసి ఉత్తమ ఆరోగ్య కేంద్రాలుగా గుర్తింపును ఇచ్చినట్లు తెలిపారు.

ఏరియా దవాఖానను సందర్శించిన కాయకల్ప బృందం

భైంసా, మార్చి 19 : నిర్మల్ జిల్లా భైంసాలోని ప్రభుత్వ ఏరియా దవాఖానను కాయకల్ప బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు డాక్టర్ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో దవాఖానలోని వసతులు పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుధ్యం, క్లినికల్ వేస్టేజ్, గడువు ముగిసిన మందులు, తదితరాల నిర్వహణ, ఇతర అంశాలు పరిశీలించారు. అనంతరం సూపరింటెండెంట్ కాశీనాథ్ రోగులకు మెరుగైన సేవలందించడంలో పోటీ పడేందుకు కాయకల్పలో భాగంగా ర్యాంకులు ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే భైంసా ఆసుపత్రిని సందర్శించామన్నారు. నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి, నివేదిక పంపిస్తామన్నారు. కార్యక్రమంలో కాయకల్ప బృందం సభ్యులు హెడ్ నర్స్ సుజాత, ఫార్మాసిస్ట్ శ్రీలత, మాణిక్యం, దవాఖాన నర్సింగ్ సూపరింటెండెంట్లు చంద్ర సుజాత, రేఖ, నర్సులు